## ఘనంగా దసరా ఉత్సవాలు

**జగిత్యాలటౌన్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/రాయికల్/పెగడపల్లి/సారంగాపూర్/ మల్యాల/కథలాపూర్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం:** విజయదశమి దసరా వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె వద్ద శమీపూజ, మహిషాసుర మర్దిని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలుచోట్ల, పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో దసరా వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చోట్ల రావణ దహనం చేపట్టారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేశారు


జగిత్యాల: శమీపూజలో బల్దియా కమిషనర్ స్పందన, తహసీల్దార్


మెట్‌పల్లి: జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


మల్లాపూర్‌లో సోమేశ్వర కొండ వద్ద శమీపూజ


ఇబ్రహీంపట్నంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న నాయకులు


సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో జమ్మి చెట్టు పూజలు చేస్తున్న భక్తులు


మల్లాపూర్‌లో మహిషాసుర వధ


పొరండ్లలో..


గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లిలో దసరా ఉత్సవాల్లో గ్రామస్తులు


రాయికల్‌లో దసరా ఉత్సవాలకు భారీగా హాజరైన గ్రామస్తులు


కథలాపూర్: భూషణరావుపేటలో జమ్మిచెట్టు వద్దకు వెళ్తున్న ప్రజలు


జగిత్యాల రూరల్: పొరండ్లలో దుర్గామాత నిమజ్జనం


దుబ్బరాజన్న ఆలయం వద్ద దుర్గాదేవికి పుష్కరిణిలో పుణ్యస్నానాలు

## దుర్గామాత నిమజ్జనం

**జగిత్యాలరూరల్/కోరుట్లరూరల్/రాయికల్/సారంగాపూర్/ధర్మపురి/గొల్లపల్లి/ఇబ్రహీంపట్నం:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని గురువారం నిమజ్జనం చేశారు. శోభాయాత్ర నిర్వహించి అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో, ఆటపాటలతో, డీజే సప్పుళ్లతో అమ్మవారిని సాగనంపారు. మండపాల వద్ద అమ్మవారి లడ్డూలు, కలశాలు, వేలం వేశారు. కోరుట్ల మండలంలోని మాదాపూర్‌లో దుర్గామాత లడ్డూను గరిపెల్లి శ్రీధర్ రూ.1లక్ష 5 వేలకు దక్కించుకున్నారు.
గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లి దుర్గామాత వద్ద వేలం వేసిన కలశాలను భక్తులు భారీ ధరకు దక్కించుకున్నారు.


పెగడపల్లిలో అమ్మవారి శోభాయాత్ర


రాయికల్‌లో అమ్మవారి శోభాయాత్రలో భక్తుల సందడి


ఇబ్రహీంపట్నం: వేములకుర్తిలో దుర్గామాత ఊరేగింపు


చిన్నమెట్‌పల్లిలో కోలాటం ఆడుతున్న యువతులు

# గాంధీజీకి ఘన నివాళి


ధర్మపురిలో నివాళి అర్పిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాలటౌన్:** అహింసా,శాంతి మార్గంలో స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని నాయకులు పట్టణంలోని మంచినీళ్ల బావి, గాంధీనగర్, పురాణిపేటలలోని గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళిఅర్పించారు.
జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్‌లో నిత్యజనగణ మిత్రమండలి ఆధ్వర్యంలో గురువారం టవర్ సర్కిల్‌లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు.
**ధర్మపురి:** ధర్మపురిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు.


జగిత్యాలలో గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జీవన్‌రెడ్డి

**మెట్‌పల్లి:** పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఖాదీ ఆవరణలోని గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు, పట్టణ అధ్యక్షుడు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

# ధర్మమార్గమే సమాజానికి రక్షణ

**సారంగాపూర్:** ధర్మమార్గమే దేశాన్ని, సమాజాన్ని కాపాడుతుందని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సేవా ప్రముఖ్ అకు రాజేందర్ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులతో సమావేశం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా దేశాన్ని కాపడడానికి ప్రతీ పౌరుడు ముందుండాలన్నారు. ప్రకృతిని కాపాడుతూ ప్రజలకు, దేశానికి నిస్వార్థంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వొద్దిపర్తి మధుకుమార్, ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.


తుంగూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

**గొల్లపల్లి:** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ వక్త, శ్రీ వేముల సంతోష్ జీ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్‌ఎస్, ఇస్రాజ్ పల్లి ఉప మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘ భవనంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ బాలసాని లక్ష్మణ స్వామిబుదారపు శ్రీహరి జిల్లా సంపర్క్ ప్రముఖ్, అందే శ్రీనివాస్, శ్రీగద్దె రవి, కందుకూరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో చోరీ

**మెట్‌పల్లి:** పట్టణంలోని శ్రీ కృష్ణ మద్యం దుకాణంలో చోరీ జరిగింది. గురువారం తెల్లవారుజాము సమయంలో చోరీకి పాల్పడ్డ దొంగలు కౌంటర్‌లో ఉన్న కొంత నగదును ఎత్తుకెళ్లారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అక్కడి సీసీ కెమెరాలను పరిశీలించారు. చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు యాజమాని తెలిపాడు.

## మీసేవా నిర్వాహకుడి ఆత్మహత్యాయత్నం

**సారంగాపూర్:** బీర్‌పూర్ మండల కేంద్రంలో మీసేవా నిర్వాహకుడు శేఖర్ అనే యువకుడు శుక్రవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన పొలం వద్ద గడ్డిమందును తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన శేఖర్‌ను అక్కడి రైతులు గమనించి చికిత్స నిమిత్తం జగిత్యాలకు, అక్కడి నుండి కరీంనగర్ తరలించారు. కాగా ఈ విషయంపై కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రాజు పేర్కొన్నారు.

### విద్యుదాఘాతంతో ఆవు మృతి

**కథలాపూర్:** మండలంలోని చింతకుంట గ్రామ శివారులో విద్యుదాఘాతంతో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పెల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన భూక్యా బాలయ్యకు చెందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు శుక్రవారం గ్రామస్తులు తెలిపారు.పొలాన్ని రక్షించుకోవాలని రైతు విద్యుత్ ఫెన్సింగ్ వైర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆ వైర్లకు ఆవు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిందన్నారు. సంఘటన స్థలాన్ని ట్రాన్స్‌కో అధికారులు పరిశీలించారు.

## మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడిగా మహిపాల్

**పెగడపల్లి:** మండల కేంద్రంలోని మున్నూరు కాపు యువజన సంఘం గ్రామ శాఖ కార్యవర్గంను శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంది మహిపాల్, ఉపాధ్యక్షులుగా దాసరి సాయి, ఐల అరవింద్, కోశాధికారిగా రాధ మహేశ్, పావ కార్తీక్, కార్యవర్గ సభ్యులుగా కట్ల విష్ణు, ఉట్కూరి మనోహర్, ఉట్కూరి మణిదీప్, చల్ల కరుణార్, కొత్త అశోక్ నియామకయ్యారు.

# ఘనంగా సాయి పుణ్యతిథి వేడుకలు


సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**జగిత్యాలటౌన్:** దసరా మరుసటి రోజు నిర్వహించే సాయి పుణ్యతిథి వేడుకలు బైపాస్‌రోడ్డులోని సాయిబాబా ఆలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగుల కిషన్‌గౌడ్, మానాల కిషన్. గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అల్లె గంగాసాగర్, ప్రేమలత పాల్గొన్నారు.
**కోరుట్ల/కోరుట్ల రూరల్:** పట్టణంలోని సాయిబా ఆలయం, యెఖీన్‌పూర్ గ్రామంలోని సాయిబాబా ఆలయాల్లో సాయి బాబా 107వ పుణ్యతిథి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సాయినాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పుణ్య తిథి ఉత్సవాల్లో పాల్గొని సాయినాథునికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలె నర్సయ్య, యెఖీన్‌పూర్ వీడీసీ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గంగిరెద్దుకు వైద్యం


గంగిరెద్దుతో లైవ్‌స్టాక్ ఆఫీసర్

**జగిత్యాల:** అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గంగిరెద్దుకు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ చికిత్స చేసి బతికించారు. పండగల సమయంలో డూడూబసవన్నల పేరుతో గంగిరెద్దుల వారు జీవనం కొనసాగిస్తారు. గంగిరెద్దు అనారోగ్యం పాలు కావడంతో పొలాస పశువైద్య కేంద్రంలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే దానికి చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ

**పెగడపల్లి:** మండలంలోని లింగాపూర్ శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణానికి గురువారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్డీవో దంపతులు ఐల రాజయ్య-వెంకటమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కల్యాణమండపం నిర్మాణానికి ముందుకు వచ్చారు. సుమారు 15 నుంచి రూ. 20 లక్షల ఖర్చుతో ఈ మండపం నిర్మాణం జరుగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాణ దాతలు ఐల సత్యనారాయణ-వింధ్యరాణి, రఘుపతి-చందన, తిరుపతి-మాధవిలను కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## ధ్వజారోహణ

**జగిత్యాలటౌన్:** విజయదశమి సందర్భంగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ధర్మస్థలిలో ధ్వజారోహణం నిర్వహించారు. జగిత్యాల టవర్ సర్కిల్‌లోని ధర్మస్థలి వద్ద శుక్రవారం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు మాట్లాడుతూ విజయదశమి జమ్మి చెట్టు, పాలపిట్ట ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో భారత్ సురక్షాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, అరవ లక్ష్మి, చిట్ల గంగాధర్, వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతేష్, భోనగిరి దేవయ్య, హిందూ వాహిని, సామాజిక సమరత సభ్యులు పాల్గొన్నారు.


ధ్వజారోహణ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు